ఘనంగా పోలేరమ్మ మందిర వార్షికోత్సవం

గురజాల: పోలేరమ్మ మందిర వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని మాడుగుల శివారు జనార్ధనపురంలో వేడుకలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి దర్శించుకుని భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

9న జాతీయ లోక్ అదాలత్

గురజాల: జాతీయ లోక్ అదాలత్ ఈనెల 9వ తేదీన నిర్వహించనున్నట్లు జూనియర్ సివిల్ జడ్జి బి.ఎల్.వెంకట శేషాద్రి తెలిపారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కక్షిదారులు పాల్గొని పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలన్నారు. సివిల్, క్రిమినల్, బ్యాంక్ కేసులు, యాక్సిడెంట్ కేసులు వంటివి రాజీ కుదుర్చుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.

ఆడుదాం ఆంధ్రాలో పాల్గొనేలా యువతను ప్రోత్సహించాలి

రెంటచింతల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొనేలా యువతను ప్రోత్సహించాలని ఎంపీడీఓ యర్ర మహాలక్ష్మి కోరారు. మండలంలోని మిట్టగుడిపాడు గ్రామ సచివాలయంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్ల సమావేశం శనివారం నిర్వహించారు. పేర్ల నమోదుకు సహకరించాలని కోరారు. యువత, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని క్రీడానైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి మంచి అవకాశమని చెప్పారు. సమావేశంలో పీఆర్ డీఈ పాశం శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ కొత్తా నరేంద్రారెడ్డి, ఈఓపీఆర్డీ జి.అనంత కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద అన్నదానం

మాచర్ల: పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లోని వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు ప్రారంభించారు. వెయ్యి మందికి అన్నదానం చేశారు. తొలుత వెంకటేశ్వర స్వామికి ఆలయ కమిటీ సభ్యులు కొండా వీరాంజనేయులు, చెన్నకేశవులు, వెంకటేశ్వర్లు, నటువ రాధాకృష్ణతో కలిసి ఆయన పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

వరి పంట దిగుబడి ప్రయోగం



మిట్టగుడిపాడు(రెంటచింతల): మండలంలోని మిట్టగుడిపాడులో గణాంకశాఖ ద్వారా వరి పంట దిగుబడి అంచనా వేసినట్లు మండల వ్యవసాయాధికారి బోయపాటి బ్రహ్మరెడ్డి శనివారం తెలిపారు. గ్రామ శివార్లో ఖరీఫ్ 2023లో ఎంపిక చేయబడిన రైతు గోగిరెడ్డి స్రవంతి పొలంలో సాగు చేసిన వరిని పంట కోత ప్రయోగం చేశామన్నారు. వరి పంట సగటు 49 బస్తాలు రావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీమా కంపెనీ ప్రతినిధి మల్లికార్జునరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు గొట్టం లక్ష్మారెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

మానవ హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

పిడుగురాళ్లరూరల్: మానవ హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు బొడ్డపాటి దాసు అన్నారు. పట్టణంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మానవ హక్కులు , వినియోగదారుల హక్కుల పరిరక్షణ, పోస్కో చట్టం, జువైనల్ చట్టం, మానవ అక్రమ రవాణా చట్టం, బాల్య వివాహాల చట్టం , బాల కార్మికుల వ్యవస్థ రద్దు చట్టం, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు, ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అథారిటీ చట్టం, బాలల హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని తెలిపారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఏపీ స్టేట్ ప్రోగ్రామ్స్ కన్వీనర్ ఎస్‌కే దరియాబి(రజియా), అజయ్‌కుమార్, తాఘరి నిషా పాల్గొన్నారు.

అంకాలమ్మతల్లి పునఃప్రతిష్టా మహోత్సవం

చాగంటివారిపాలెం(ముప్పాళ్ల): గ్రామంలో అంకాలమ్మతల్లి దేవాలయ శిలావిగ్రహ పునఃప్రతిష్టా మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేడుకల్లో రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఇటీవలే గ్రామంలోని ఎస్టీ కాలనీలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించిన వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు.

పేదల సంక్షేమానికి సీఎం జగన్ కృషి

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వక్తలు



కంచరగుంటలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దుర్గి: పేద ప్రజలకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి, సంక్షేమ పథకాలను అందించి పేదల పెన్నిధిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని పలువురు నాయకులు పేర్కొన్నారు. ముటుకూరు 2 సచివాల పరిధిలోని కంచరగుంట, నెహ్రూనగర్, గ్రామ పంచాయితీల పరిధిలో శనివారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంక్షేమ అభివృద్ధి బోర్డును పార్టీ కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయి ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి జై జగన్, జై జై పీఆర్కే అంటూ నినాదాలు చేశారు. స్థానిక ఎస్సీ కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైఎస్ జగన్ అందించిన సంక్షేమ కార్యక్రమాలను వివరించి మరలా సీఎంగా జగన్ ఆశీర్వదించాలని నాయకులు ప్రజలను కోరారు.

కార్యక్రమంలో ఎంపీపీ ఏసూరి శంకర్, జెడ్పీటీసీ సభ్యులు శెట్టిపల్లి యలమంద, పీఏసీఎస్ చైర్మన్ కటకం రామారావు, జేసీఎస్ కన్వీనర్ బొబ్బ సీతారామిరెడ్డి, సర్పంచులు సుబ్రహ్మణ్యం నాయక్, గొంది నాసరయ్య, ఎంపీటీసీ పసుపులేటి వెంకటరామయ్య, బొంత కృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు కటకం చిన వెంకటయ్య, తోటకూర నాగేశ్వరరావు, నాలి రామయ్య, మాదాసు వాసు, వెంకటేశ్వర్లు, దేవరకొండ పున్నారావు, మాదాసు భిక్షమయ్య, చంద్రయ్య, మాదాసు పెద్ద సాంబయ్య, దేశం నాగిరెడ్డి, కుప్పాల శివకేశవరెడ్డి, మాదాసు శ్రీరామమూర్తి, బాల నాయక్ పాల్గొన్నారు.



లచ్చంబావి గ్రామంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్హతే ప్రమాణంగా సంక్షేమ పథకాలు అమలు

మాచర్ల రూరల్: కుల, మత, పార్టీలకతీతంగా అర్హతే ప్రమాణంగా ప్రతి ఒక్కరికీ జగనన్న నవరత్నాల పథకాలు అందించి పేదల ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిన జగనన్ననే మళ్లీ సీఎంగా చేసుకుందామని పార్టీ సీనియర్ నాయకులు బూడిద శ్రీనివాసరావు కోరారు. శనివారం రాత్రి మండలంలోని లచ్చంబావి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం, రెండు కళ్లుగా భావించి ప్రతి ఒక్క కుటుంబానికి, సంక్షేమ పథకాలతో పాటు కార్పొరేటివ్ స్థాయిలో విద్యా, వైద్యాన్ని మన ముందుకు తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. మోసపూరిత వాగ్దానాలతో మరోసారి చంద్రబాబు వస్తున్నాడని, ఆయనను ఎవరూ నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు మండ్లి పెద మల్లు స్వామి, వైస్ ఎంపీపీ పోతురెడ్డి సుజాత కోటిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అప్పిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శేరెడ్డి వీరారెడ్డి, సర్పంచులు నోముల కృష్ణ, ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, గొర్రె పెంపకందారుల జిల్లా చైర్మన్ బూడిద సైదులు, ఎంపీటీసీ రంగానాయక్, సర్పంచులు వెంకటేశ్వర్లు, మాద్యానాయక్, రవినాయక్ పాల్గొన్నారు.

అర్హులందరిని ఓటర్లుగా చేర్చాలి

నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాస్

గురజాల: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ అన్నదాత మోహన శ్రీనివాస్ కోరారు. పోలింగ్ బూత్‌ల వద్ద శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి బూత్‌లెవల్ అధికారులు అందుబాటులో ఉన్నారా లేదా అని పరిశీలించారు. అనంతరం ఓట్లపై ఏమైనా ఫిర్యాదు వస్తే వారి వద్ద నుంచి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా ఆదివారం కూడా బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటారని వివరించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ మీసాల దానియేలు శనివారం పరిశీలించారు. మండల పరిధిలోని అంబాపురం, పల్లెగుంత గ్రామాల్లోని పోలింగ్ బూతుల్లో బీఎల్‌వోలు ఉన్నారా లే రా అని పరిశీలించారు. ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఆదివారం కూడా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

ఓటు హక్కు నమోదు పరిశీలన

మాచర్ల రూరల్: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించటంతో పాటు అనర్హులను జాబితాలో తొలగించే స్పెషల్ క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ కోరారు. శనివారం మండలంలోని కొత్తపల్లి, కొప్పునూరు, తాళ్ళపల్లి గ్రామాలలో ఓటర్ల నమోదు స్పెషల్ క్యాంపులను పరిశీలించారు. కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ షేక్ బాషా, ఆర్‌ఐలు ఫణింద్ర, నెమలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న నగర పంచాయతీ కమిషనర్

219 దరఖాస్తులు

మాచవరం: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో శనివారం నిర్వహించిన ఓటరు నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి 219 దరఖాస్తులు అందినట్లు తహసీల్దారు ప్రసాద్ తెలిపారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బూత్‌ల వద్ద బీఎల్‌ఓలు అందుబాటులో ఉండి కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు.

కొత్త ఓటరు జాబితాలో పేర్లు సరిచూసుకోవాలి

పిడుగురాళ్ల రూరల్: ప్రతి బూత్‌లో కొత్త ఓటర్ లిస్ట్ ఉంచటం జరిగిందని, అందులో పేర్లు ఉన్నాయా, లేదా అనేది లిస్ట్‌లో చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని 33 వార్డులోని 53 బూత్‌ను శనివారం పరిశీలించారు. కొత్త ఓటర్ లిస్ట్‌లో చనిపోయిన వారి, రెండు ఓట్లు ఉన్న వారివి తొలగించటం జరిగిందన్నారు. మార్పులు, చేర్పులు జరిపి ప్రచురించటం జరిగిందని దీనిని ప్రతి ఒక్క ఓటరు పరిశీలించుకోవాలని వివరించారు. శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు ఈ కొత్త ఓటర్ లిస్ట్‌ను పరిశీలించుకోవాలని తెలిపారు.

మెట్ట పంటలను ఆదుకున్న వర్షం



కారెంపూడి: తుఫాన్ ప్రభావం వలన శుక్రవారం కురిసిన వర్షం వల్ల మండలంలో సాగులో ఉన్న పంటలకు మేలు జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.యలమందారెడ్డి శనివారం తెలిపారు. మెట్ట పంటలు బాగా బెట్టకు వచ్చిన తరుణంలో వర్షం పడడం వలన పంటలకు చాలా మేలు జరిగిందని చెప్పారు. కంది క్లైే దశలో ఉన్న కంది పంటకు వర్షం ఎనలేని మేలు చేసిందన్నారు. అలాగే మిర్చి పంటకు రైతులు నీరు పెట్టుకునే బాధలు తప్పాయన్నా వెంటనే పోవడం వల్ల పంటలకు ఎలాంటి నష్టం జరగదన్నారు.

పాస్టర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా ఆంథోని



రెంటచింతల: మండల పాస్టర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సత్యాల ఆంథోనిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం స్థానిక హెర్మోన్ ప్రార్థన మందిరంలో నల్గొండకు చెందిన పాస్టర్ తిమోతి అధ్యక్షతన మండల దైవసేవకుల సదస్సు నిర్వహించారు. కార్యదర్శిగా కొమ్ము నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా దండే బాలజోజి, కోశాధికారి గా మంచాల జోసఫ్, కమిటీ ఉపాధ్యక్షులు తాడికొండ మరియదాసు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా మధిర కోటిరెడ్డి, పల్చూరి ఏసోబులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

జాతీయ ఖోఖో పోటీలకు కారెంపూడి విద్యార్థి ఎంపిక



కారెంపూడి: అండర్- 14 ఖోఖో జాతీయ పోటీలకు కారెంపూడి బ్రహ్మనాయుడు జెడ్పీ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థి బి.రెయిన్ పాల్ ఎంపికయ్యాడని పాఠశాల హెచ్‌ఎం బి.అనంత శివ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4వ వారంలో జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో రెయిన్ పాల్ మన రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడని హెచ్‌ఎం పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా బంగారుపాలెంలో ఇటీవల నిర్వహించిన ఎంపికల్లో రెయిన్ పాల్ ఎంపికయ్యారని చెప్పారు. పాఠశాల విద్యార్థి రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందని, శిక్షణ ఇచ్చిన పీడీలు టి.శ్రీనివాసరావు, బి.స్వర్ణరాజులను అభినందించారు.

356 మంది అసైన్డ్ భూముల రైతులకు శాశ్వత భూ హక్కులు

తహసీల్దార్ శ్రీనివాస్

కారెంపూడి: అసైన్డ్, ఈనాం భూములు సాగు చేసుకుంటున్న రైతులకు శాశ్వత భూ హక్కు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన మండలంలో 356 మంది రైతులకు లబ్ధి చేకూరిందని తహసీల్దార్ జి.శ్రీనివాస్ శనివారం తెలిపారు. 20 ఏళ్ల ముందుగా డీకే పట్టాలు పొందిన రైతులకు శాశ్వత జగనన్న శాశ్వత భూ హక్కు పత్రాలు త్వరలో అందించనున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా ఈనాం భూములు స్వాధీనంలో ఉన్న రైతుల భూములు కూడా క్రమబద్ధీకరణ చేయనున్నట్లు చెప్పారు. ఈనాం భూములపై శాశ్వత భూ హక్కు పొందనున్న వారిలో శంకరాపురం గ్రామ రైతులు 33 మంది, చినకొదమగుండ్ల 2, చింతపల్లి 50, ఒప్పిచర్ల 16, నరమాలపాడు 113, కారెంపూడి ముగ్గురు ఉన్నారు. అదే విధంగా అసైన్డ్ భూములపై శాశ్వత భూ హక్కులు పొందిన వారిలో ఒప్పిచర్ల గ్రామ రైతులు 5, శంకరాపురం 12, చింతపల్లి 39, నరమాలపాడు 21, కారెంపూడి 52, పేటసన్నెగండ్ల 10 మంది రైతులున్నారని వివరించారు. వీరందరికి త్వరలోనే జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్షా పత్రాలు పంపిణీ అవుతాయని తహసీల్దార్ తెలిపారు.

దివ్యాంగులకు చేయూత అభినందనీయం

మాచర్ల: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రతి ఏడాది సూర్యకిరణ్ మానసిక వికలాంగుల సంస్థ నిర్వహించటం ఎంతో అభినందనీయమని మాచర్ల కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శారదా పేర్కొన్నారు. శనివారం రామకృష్ణ సేవా సమితి, స్వామి వివేకానంద సంస్థల ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. జడ్జి శారద మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సేవా సంస్థలు అందించే అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. వివిధ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవింద రెడ్డి, సీనియర్ న్యాయవాది ఏడుకొండలు పాల్గొన్నారు.



సూర్యకిరణ్ మానసిక దివ్యాంగుల సంస్థలో విద్యార్థులకు చేయూతనందిస్తున్న జడ్జి శారద

నిమోనియాపై అప్రమత్తంగా ఉండాలి

పెరికపాడు(క్రోసూరు): పిల్లల్లో నిమోనియాపై అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శ్యాంసన్ శనివారం సూచించారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్ రవి ఆదేశాల మేరకు వైద్యాధికారులు బాల అంకమ్మ బాయ్, మహమ్మద్ సాద్, సిరి చందనల ఆధ్వర్యంలో మండలంలోని పెరికపాడు తండా అంగన్‌వాడీ సెంటర్లో నిమోనియాపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్యాంసన్ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లల్లో సంభవించే ప్రాణాంతకమైన వ్యాధుల్లో నిమోనియా తీవ్రమైనదని, వ్యాధి లక్షణాలు ద్వారా సులభంగా గుర్తించవచ్చునని ఆయన పేర్కొన్నారు. పిల్లల్లో నిమోనియా తదితర శ్వాస సంబంధ వ్యాధుల నియంత్రణకు వైద్య ఆరోగ్యశాఖ సాన్స్ ప్రోగ్రాం ప్రవేశపెట్టిందని , వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరు(2024) వరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఐదేళ్ల లోపు పిల్లల్లో నిమోనియా లక్షణాలను గుర్తించటం జరుగుతుందన్నారు. లక్షణాల్లో ముఖ్యంగా జలుబు, దగ్గు అధికంగా ఉండి త్వరత్వరగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకునేటప్పుడు పక్క ఎముకలు కదలడం, అధిక జ్వరం రావడం, శ్వాస తీసుకునే సమయంలో శబ్దం రావడం, ఏమి తినకపోవడం, ఏమి తాగకపోవడం, అధికంగా నిద్రపోవడం మొదలైనవి వ్యాధి లక్షణాల్లో ముఖ్యమైనవని అన్నారు. నిమోనియా నుంచి సురక్షితంగా ఉండాలంటే బిడ్డ శరీరాన్ని బట్టలతో పూర్తిగా కప్పి ఉంచాలని, ఇంటిలో పొగ లేకుండా చూసుకోవాలని, కిటికీలు తెరిచి ఉంచటం, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం ముఖ్యమైనవని ఆయన అన్నారు.



నిమోనియా వ్యాధి గురించి అవగాహన కల్పిస్తున్న ఆరోగ్యవిస్తరణ అధికారి శ్యాంసన్

ఉద్యోగాలకు న్యూటన్స్ విద్యార్థుల ఎంపిక



మాచర్ల రూరల్: క్యాంపస్ ఇంటర్వ్యూలలో విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంలో అధ్యాపకుల కృషి ఎనలేనిదని న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి కొనియాడారు. మండలంలోని న్యూటన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో స్టార్ హెల్త్ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో ఎంపికైన విద్యార్థుల అభినందన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి ప్రత్యేకం కృషి చేస్తున్నారని చెప్పారు. క్యాంపస్ డ్రైవ్‌లో 29 మంది విద్యార్థులు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.జగదీష్‌రెడ్డి, డీన్ సందీప్‌రెడ్డి, పీపీఓ డి.రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ల చొరవ



అనారోగ్యంతో ఉన్న వృద్ధురాలికి దుర్గి మండలం మించాలంపాడు వెళ్లి వలంటీర్ బాజీ, మహిళ బయోమెట్రిక్ తీసుకుంటుని పింఛన్ అందజేశారు. -కారంపూడి



అనారోగ్యంతో గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మాచవరానికి చెందిన షేక్ బాషాకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ మహమ్మద్ -మాచవరం